నిజం కోసం... ప్రజల పక్షాన...

మరింత మంచి భారతం కోసం...

సమాచారమే సమాజ శక్తి

# RVi రివిజన్

ఇండియా న్యూస్

భారత స్వరం | ప్రజల దృష్టి | నిజమైన వార్తలు | సమగ్ర విశ్లేషణ

సంపుటి 01 సంచిక 25 | శనివారం 24.10.2026 | పేజీలు: 4




# ఆరు నెలల్లో తెలంగాణకు రూ.15,096 కోట్ల రెవెన్యూ లోటు

## ఆదాయం కంటే అధికంగా ఖర్చులు.. అప్పులపై పెరుగుతున్న ఆధారపడటం

- ఆరు నెలల్లో తెలంగాణకు రూ.15,096 కోట్ల రెవెన్యూ లోటు
- సెప్టెంబరు నాటికి రూ.92,013 కోట్ల ఆదాయం.. రూ.1.35 లక్షల కోట్లకు చేరిన ఖర్చులు
- వడ్డీ చెల్లింపులకు రూ.16,565 కోట్లు.. పెన్షన్లకు రూ.14,235 కోట్లు వ్యయం
- రాష్ట్ర వార్షిక రుణ పరిమితి రూ.58,458 కోట్ల నుంచి రూ.61,457 కోట్లకు పెంపు
- పన్నేతర ఆదాయం 16.1 శాతానికే పరిమితం.. ఆదాయ వసూళ్లు పెంచడం ప్రభుత్వానికి సవాల్




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెరుగుతోంది. 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రాష్ట్రానికి రూ.15,096 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది. ఆదాయ వసూళ్లతో పోలిస్తే ప్రభుత్వ ఖర్చులు అధికంగా ఉండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వడ్డీ చెల్లింపులు, పెన్షన్ల వ్యయం, సబ్సిడీల భారం రాష్ట్ర ఖజానాపై ప్రభావం చూపుతున్నాయి.

సెప్టెంబరునెలాఖరునాటికిరాష్ట్రానికిరూ.92,013కోట్ల రెవెన్యూ రాబడులు సమకూరాయి. ఇది వార్షిక బడ్జెట్ అంచనా రూ.2.41 లక్షల కోట్లలో 38.14 శాతం మాత్రమే. అదే సమయంలో మూలధన వ్యయంతో కలిపి మొత్తం ఖర్చులు రూ.1.35 లక్షల కోట్లకు చేరాయి. ఇది వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో 47.88 శాతానికి సమానం. ఆదాయ, వ్యయాల మధ్య అంతరం పెరగడంతో రెవెన్యూ లోటు ఏర్పడింది.

### బడ్జెట్ లక్ష్యానికి సవాల్

2026–27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,858 కోట్ల రెవెన్యూ మిగులును లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే, తొలి ఆరు నెలల్లోనే భారీ లోటు నమోదవడంతో మిగిలిన కాలంలో ఆ లక్ష్యాన్ని చేరుకోవడం సవాలుగా మారింది. ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఖర్చులను నియంత్రించాల్సిన అవసరం ఏర్పడింది.

### వడ్డీలు, పెన్షన్లకే భారీ మొత్తం

రాష్ట్రం సెప్టెంబరు నాటికి వడ్డీ చెల్లింపుల కోసం రూ.16,565 కోట్లు ఖర్చు చేసింది. ఇది వార్షిక కేటాయింపుల్లో 77.76 శాతం. పెన్షన్ల కోసం రూ.14,235 కోట్లు వెచ్చించింది. ఇది ఏడాది మొత్తానికి కేటాయించిన నిధుల్లో 96.6 శాతం. సబ్సిడీలకు రూ.10,298 కోట్లు ఖర్చయ్యాయి. మరోవైపు మూలధన వ్యయం రూ.27,743 కోట్లకు చేరింది.

### అప్పుల పరిమితి పెంపు

రాష్ట్ర వార్షిక రుణ పరిమితిని రూ.58,458 కోట్ల నుంచి రూ.61,457 కోట్లకు పెంచారు. సెప్టెంబరు నాటికి నికర రుణాలు, ఇతర బాధ్యతలు రూ.44,612 కోట్లకు చేరాయి. అంటే వార్షిక అంచనాలో 72.59 శాతం ఇప్పటికే వినియోగమైంది.

పన్నుల ద్వారా వచ్చే ఆదాయం వార్షిక లక్ష్యంలో 45.52 శాతానికి చేరగా, పన్నేతర ఆదాయం మాత్రం 16.1 శాతానికే పరిమితమైంది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు కూడా అంచనాల్లో 15.34 శాతమే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో మిగిలిన ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వసూళ్లను మెరుగుపరచడం, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం రాష్ట్ర ప్రభుత్వానికి కీలకంగా మారింది.

2 లో



# రాహుల్ గాంధీపై మోదీ తీవ్ర విమర్శలు

- రాహుల్‌పై మోదీ విమర్శలు: కాంగ్రెస్ తన నాయకుడిని రాజకీయంగా నిలబెట్టేందుకు పదేపదే ప్రయత్నిస్తోందని ప్రధాని ఎద్దేవా చేశారు.
- కుటుంబ రాజకీయాలపై ఆరోపణలు: ఒక కుటుంబ వైఫల్యాల నుంచి బయటపడేందుకు కాంగ్రెస్ దేశ అభివృద్ధిని ప్రశ్నిస్తోందని విమర్శించారు.
- భారత్ ప్రతిష్ఠకు భంగం: విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు నాయకులు వ్యవహరిస్తున్నారని మోదీ ఆరోపించారు.
- విపక్షాలకు అవకాశం లేదని వ్యాఖ్య: కాంగ్రెస్ పార్లమెంటులో ఇతర ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించకుండా అడ్డుకుంటోందని విమర్శించారు.
- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్: దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని స్పష్టం చేశారు.

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన నాయకుడిని రాజకీయంగా నిలబెట్టేందుకు పదేపదే ప్రయత్నిస్తోందని, అయినా ఆశించిన ఫలితం రావడం లేదని ఎద్దేవా చేశారు. శ్రీహరికోటలో ఏడాదిలో జరిగే రాకెట్ ప్రయోగాల కంటే కాంగ్రెస్ తన నాయకుడిని రాజకీయంగా ప్రారంభించేందుకు చేసే ప్రయత్నాలే ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# టిబెట్‌లో భారీ భూకంపం..16 మంది మృతి



బీజింగ్ : చైనాలోని టిబెట్ ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.0 తీవ్రతతో వచ్చిన ఈ ప్రకృతి విపత్తులో 16 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. గురువారం రాత్రి సంభవించిన ఈ భూకంపం కారణంగా వందలాది ఇళ్లు కూలిపోయాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టిబెట్‌లోని నాగ్‌చు ప్రాంతానికి ఈశాన్యంగా సుమారు 190 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి సుమారు 18 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా భూగర్భ పరిశోధన సంస్థ వెల్లడించింది. భూకంప తీవ్రతకు నివాసాలు దెబ్బతినడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో విద్యుత్తు, సమాచార వ్యవస్థలకు అంతరాయం ఏర్పడింది. 300కు పైగా ఇళ్లు నేలమట్టం భూకంపం కారణంగా కనీసం 339 ఇళ్లు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. మరికొన్ని భవనాలు దెబ్బతిన్నాయి. సహాయక బృందాలు బాధిత ప్రాంతాలకు చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రైల్వే అధికారులు ముందు జాగ్రత్తగా కొన్ని మార్గాల్లో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. వరుస ప్రకంపనలతో ఆందోళన ప్రధాన భూకంపం తర్వాత పలు ప్రాంతాల్లో ప్రకంపనలు కొనసాగాయి. దీంతో ఇప్పటికే దెబ్బతిన్న భవనాల్లోకి వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నారు. సహాయక చర్యలకు వాతావరణ పరిస్థితులు కూడా ఆటంకం కలిగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు తాత్కాలిక నివాసాలు, ఆహారం, దుస్తులు అందించే ఏర్పాట్లు చేపట్టారు. భూకంపం వల్ల జరిగిన నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గల్లంతైనవారి వివరాలను సేకరిస్తూ, బాధితులకు అత్యవసర వైద్య సహాయం అందిస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రకంపనలు సంభవించే అవకాశాల నేపథ్యంలో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని సూచించారు.

# సాగునీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

## తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి




- సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు, సాంకేతిక నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశం
- బ్యారేజీ ఎత్తు 152 మీటర్లుగా ఉంటే నీటి నిల్వ, మహారాష్ట్రలో ముంపు భూములపై అధ్యయనం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక

హైదరాబాద్ : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు, వెనుకబడిన ప్రాంతాల్లో నీటి లభ్యతను మెరుగుపరిచేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో చర్చలు తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు అవసరమైన నివేదికలు, సాంకేతిక వివరాలను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే లభించే నీటి నిల్వ సామర్థ్యం, మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రతిపాదనలు రూపొందించాలని స్పష్టం

మిగతా 2లో

# ముదిరాజ్‌లను ‘బీసీ-ఏ’లోకి చేర్చేందుకు కృషి



హైదరాబాద్ : ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ–డీ నుంచి బీసీ–ఏ కేటగిరీలోకి మార్చే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ అంశంపై న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి సమగ్రంగా అధ్యయనం చేస్తామని వెల్లడించారు. ఇతర కుల సంఘాలతో చర్చించి, ఎవరికీ అన్యాయం జరగకుండా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చే ప్రతిపాదనలు సరైన జనాభా గణాంకాలు లేకపోవడంతో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాయని గుర్తుచేశారు.

మిగతా 2లో



# సాగునీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సమీక్ష

## తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి

**తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో చర్చలు** తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు అవసరమైన నివేదికలు, సాంకేతిక వివరాలను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే లభించే నీటి నిల్వ సామర్థ్యం, మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రతిపాదనలు రూపొందించాలని స్పష్టం చేశారు.

అధికారులు సమర్పించిన వివరాల ప్రకారం.. 152 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే మహారాష్ట్ర పరిధిలో సుమారు 2,300 ఎకరాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. అదే 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ముంపు విస్తీర్ణం వెయ్యి ఎకరాల్లోపే ఉండవచ్చని అంచనా. ముంపు ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటూనే తెలంగాణకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు.

**డిండి, అచ్చంపేటకు అదనపు నీరు** డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీటిని, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని అందించే ఏర్పాట్లు చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ రెండు పథకాలకు అవసరమైన నీటిని కేటాయించే క్రమంలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేటాయించిన నీటికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో శ్రీశైలం, నార్లాపూర్ నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని ఏదుల రిజర్వాయర్‌కు తరలించే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన పంప్‌హౌస్‌లు, పంపుల ఏర్పాటు, కాలువలు, సొరంగాల సామర్థ్యంపై అధ్యయనం చేసి వెంటనే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

సమన్వయంతో పనులు పూర్తి చేయాలి పాలమూరు ప్రాంత రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ ప్రాంతాల ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సాంకేతికంగా సాధ్యమైన మార్గాలను గుర్తించాలని తెలిపారు.

ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# ముదిరాజ్‌లను 'బీసీ-ఏ'లోకి చేర్చేందుకు కృషి

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం, ఇతర కుల సంఘాలతో చర్చించి నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చే ప్రతిపాదనలు సరైన జనాభా గణాంకాలు లేకపోవడంతో న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన వివరాల ఆధారంగా ఈ అంశాన్ని పరిశీలించి, తదుపరి మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చితే ఇప్పటికే ఆ కేటగిరీలో ఉన్న గంగపుత్రులు, ఇతర కులాలకు అవకాశాలు తగ్గుతాయనే ఆందోళనలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా కుల సంఘాల ప్రతినిధులతో చర్చించి అపోహలను తొలగించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరికి సూచించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ట్యాంక్‌బండ్‌పై సాయన్న విగ్రహం** దేశ కోసం పోరాడిన పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల సేవలను సీఎం కొనియాడారు. వారి త్యాగాలు భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఇద్దరి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం కల్పించడం తన బాధ్యతని పేర్కొన్నారు.

కులగణనలో వివరాలు నమోదు చేసుకోని వారు ఇప్పటికైనా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జనాభా గణాంకాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఆధారాలతో తెలియజేస్తే సరిచేస్తామని భరోసా ఇచ్చారు. అన్ని వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.




**సామాజిక వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం** ముదిరాజ్ సామాజిక వర్గం ఐక్యంగా ఉండి విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు. బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతోపాటు, ఇప్పటికే ఉన్న కులాల హక్కులు, అవకాశాలకు భంగం కలగకుండా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ముదిరాజ్‌ల బీసీ–ఏ వర్గీకరణపై ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలపై ఆ సామాజిక వర్గంలో ఆసక్తి నెలకొంది.

# రాహుల్ గాంధీపై మోదీ తీవ్ర విమర్శలు

## భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆరోపణ.. కాంగ్రెస్ ఇతర విపక్షాలకు అవకాశం ఇవ్వడం లేదని వ్యాఖ్య

మొదటిపేజీతరువాయి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన నాయకుడిని రాజకీయంగా నిలబెట్టేందుకు పదేపదే ప్రయత్నిస్తోందని, అయినా ఆశించిన ఫలితం రావడం లేదని ఎద్దేవా చేశారు. శ్రీహరికోటలో ఏడాదిలో జరిగే రాకెట్ ప్రయోగాల కంటే కాంగ్రెస్ తన నాయకుడిని రాజకీయంగా ప్రారంభించేందుకు చేసే ప్రయత్నాలే ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచ దేశాలు కొత్త అంతర్జాతీయ వ్యవస్థ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో, భారత్‌లో కొందరు అశాంతిని కోరుకుంటున్నారని మోదీ విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న తరుణంలో భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న చిత్రాన్ని ప్రపంచానికి చూపించాల్సి ఉందన్నారు. అయితే, కొందరు నాయకులు విదేశాలకు వెళ్లి భారత్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని, ఇతర దేశాలు భారత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని కోరుతున్నారని ఆరోపించారు.

కుటుంబ రాజకీయాలపై విమర్శలు ఒక కుటుంబం వైఫల్యాల నుంచి బయటపడేందుకు కాంగ్రెస్ దేశ అభివృద్ధి, విజయాలను ప్రశ్నిస్తోందని ప్రధాని విమర్శించారు. రాజకీయంగా అధికారంలోకి రాలేకపోయిన అసంతృప్తితో దేశ పురోగతిని కూడా తప్పుబడుతోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తనను తాను నష్టపరుచుకోవడం గురించి తమకు అభ్యంతరం లేదని, కానీ ఆ క్రమంలో దేశ ప్రయోజనాలకు నష్టం కలిగించకూడదని అన్నారు.

గాంధీ కుటుంబం కాంగ్రెస్‌కు భారంగా మారిందని మోదీ వ్యాఖ్యానించారు. పార్టీలోని సీనియర్ నాయకులు కూడా ఈ విషయాన్ని వ్యక్తిగత సంభాషణల్లో అంగీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, అవమానాలను భరిస్తూ మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు.

విపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆరోపణ పార్లమెంటులో ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన యువ ఎంపీలు ప్రభుత్వ విధానాలపై మాట్లాడాలని, విమర్శలు చేయాలని భావిస్తున్నప్పటికీ కాంగ్రెస్ సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తోందని మోదీ ఆరోపించారు. ఒకే నాయకుడికి ప్రాధాన్యం కల్పించేందుకు ఇతరులకు అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు.

ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపే, వ్యవస్థలో సంస్కరణలు కోరే ప్రజాస్వామ్య ఉద్యమాలను కూడా కాంగ్రెస్ తన రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకుంటోందని అన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించే హక్కు అందరికీ ఉందని, అయితే ఇతరుల అభిప్రాయాలు వినిపించకుండా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను ఇతరుల ఎదుగుదలను అడ్డుకునే 'పరాన్నజీవి'గా మోదీ అభివర్ణించారు. పార్టీ ఆలోచనా సామర్థ్యాన్ని కోల్పోయిందంటూ విమర్శించారు. రాజకీయ విభేదాల పేరుతో దేశ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదని పేర్కొన్నారు.

భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రధాని స్పష్టం చేశారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆవిష్కరణలు, అభివృద్ధి, కొత్త అవకాశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

# అరుణాచల్ సరిహద్దులో చైనా సైన్యంతో కొనసాగుతున్న ఘర్షణలు

## పలు ప్రాంతాల్లో భారత, చైనా బలగాల ముఖాముఖి

**న్యూఢిల్లీ: "చైనా సరిహద్దు వెంబడి ఇప్పటికీ ప్రతిష్టంభన కొనసాగుతోందని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ITBP) డీజీ శత్రుజీత్ కపూర్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు (Arunachal border) వద్ద భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఘర్షణలను ధ్రువీకరిస్తూ వెలువడిన తొలి ప్రకటన ఇదే కావడం గమనార్హం. "**

అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో భారత, చైనా సైనికుల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ వెల్లడించారు. సరిహద్దులోని పలు ప్రాంతాల్లో ఇటీవల ఇరు దేశాల సైనికులు ఎదురుపడ్డారని, పరిస్థితి ఇంకా కొనసాగుతోందని తెలిపారు. రాజస్థాన్‌లోని అల్వార్‌లో గురువారం జరిగిన ఐటీబీపీ కార్యక్రమంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.

**సరిహద్దులో అప్రమత్తత** అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైనికులతో ముఖాముఖి పరిస్థితులు ఎదురైనప్పుడు ఐటీబీపీ ప్రత్యేక కమాండో బృందాలు సమర్థంగా వ్యవహరించాయని కపూర్ ప్రశంసించారు. ఇటీవల ఏర్పాటు చేసిన 'శౌర్య' కమాండో ప్లాటూన్లు ఈ పరిణామాల్లో కీలకంగా పనిచేశాయని పేర్కొన్నారు. సరిహద్దుల్లో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు బలగాలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

భారత్–చైనా మధ్య వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి సుమారు 3,488 కిలోమీటర్ల సరిహద్దుకు ఐటీబీపీ రక్షణ కల్పిస్తోంది. పర్వత ప్రాంతాల్లోని ప్రతికూల వాతావరణం, ఎత్తైన ప్రదేశాల్లో విధులు నిర్వహించడం సవాలుతో కూడుకున్నప్పటికీ సిబ్బంది అప్రమత్తంగా పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు.

డ్రోన్లతో ఆధునిక రక్షణ చైనా సైన్యం ఆధునికీకరణలో భారీగా పెట్టుబడులు పెడుతోందని కపూర్ పేర్కొన్నారు. సంప్రదాయ యుద్ధ పద్ధతులతో చైనాను ఎదుర్కోవడం కష్టతరమవుతున్న నేపథ్యంలో డ్రోన్లు, యాంటీ డ్రోన్ వ్యవస్థల వినియోగాన్ని పెంచుకోవాలని సూచించారు. చిన్న దేశాలు సైతం ఆధునిక డ్రోన్ల సాయంతో శక్తిమంతమైన దేశాలను ఎదుర్కోగలవని ఉక్రెయిన్ యుద్ధ పరిణామాలను ఉదాహరణగా ప్రస్తావించారు.

ఐటీబీపీ సిబ్బందికి ఆధునిక పోరాట పద్ధతులపై శిక్షణ ఇచ్చేందుకు 'స్ట్రైక్' పేరుతో ప్రత్యేక కోర్సును రూపొందించినట్లు తెలిపారు. గల్వాన్ వంటి పరిస్థితులు పునరావృతం కాకుండా సైనికులు మెరుగైన వ్యూహాలతో సిద్ధంగా ఉండటమే దీని లక్ష్యమని వివరించారు.

శాంతి, చర్చలకు ప్రాధాన్యం సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత కొనసాగడం భారత్–చైనా ద్వైపాక్షిక సంబంధాలకు అత్యంత ముఖ్యమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇరు దేశాలు దౌత్య, సైనిక స్థాయి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. సరిహద్దులో గస్తీ విధానాల్లో మార్పులు చోటుచేసుకున్నప్పుడు ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.




అరుణాచల్ వద్ద చైనా సైన్యంతో ఘర్షణలు జరిగినట్లు ఐటీబీపీ చీఫ్ వెల్లడించడంపై కాంగ్రెస్ (Congress) స్పందించింది. ఈ అంశంపై దేశానికి సమాధానం చెప్పకుండా కేంద్ర ప్రభుత్వం మౌనాన్ని పాటిస్తోందని విమర్శించింది. ఇలా ఘర్షణలు జరుగుతున్నప్పటికీ చైనాకు మాత్రం రాయితీలను కొనసాగిస్తున్నారని దుయ్యబట్టింది. "లదాఖ్‌లో మాదిరిగానే పెట్రోలింగ్ పాయింట్లు చేజారిపోయాయని స్థానికులు చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాల పేర్లను చైనా మారుస్తూనే ఉంది. మనకు ముప్పు కలిగించే ఆనకట్టను నిర్మిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జాతీయ భద్రతకు సంబంధించి స్పష్టమైన సమాధానాలు దేశానికి కావాలి" అని డిమాండ్ చేసింది.

# దేశరాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయి: కేటీఆర్



**హైదరాబాద్:** దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ (KTR) అన్నారు. తెలంగాణ భవన్‌లో అంబర్‌పేట బీఆర్ఎస్ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి (Revanth Reddy) హడావిడి కొన్నిరోజులే.. ఆ తర్వాత కేసీఆర్ సీఎం అవుతారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్, భాజపాయేతర పార్టీలు కీలకమవుతాయి. రాహుల్‌గాంధీ ఏం చేసినా లాభం లేదు. మోదీ వల్ల ఏం జరిగిందో చూస్తున్నాం. కాంగ్రెస్ విఫలమైనందునే సీజేపీ పేరుతో యువత పోరాటం చేస్తోంది. తెలంగాణ ప్రయోజనాల కోసం ఒక్క ఎంపీ కూడా పనిచేయడం లేదు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన వర్గాలన్నీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నాయి. రాష్ట్రంలో కరెంట్ లేక రైతులు గోస పెడుతున్నారు. ఎల్‌నినో ఉందని 10 నెలల ముందే నిపుణులు చెప్పారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా మమ్మల్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధంగా ఉన్నారు" అని కేటీఆర్ అన్నారు.

# నేహా బోరాకు దిల్లీ హైకోర్టులో చుక్కెదురు



**దిల్లీ:** అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఏ) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరాకు (Neha Bora) దిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండు చేస్తూ అక్టోబరు 16న ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. మండి హౌస్ వద్ద భారీ సంఖ్యలో ఏఐఎస్ఏ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. భాగవత్ విజయదశమి సందేశాన్ని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రసంగం సామాజిక సమైక్యత, స్వావలంబన, సామాజిక లక్షణాల బలోపేతాన్ని గురించి చర్చించి ఎంతో స్ఫూర్తినందించిందని ఆయన అన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగ వ్యతిరేకతను మతవిధానంలా అనుసరిస్తుందని, కేవలం పురుషులతో కూడుకున్న ఆ సంస్థ మహిళలు మగవాళ్ల ఆస్తి అని నమ్ముతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పోలీసులు, ఏఐఎస్ఏ కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ క్రమంలోనే నేహా బోరాను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ప్రత్యేక వాహనంలో ఆమెను స్టేషన్‌కు తరలించారు. స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా.. రూ.10,000 సొంత పూచీకత్తుపై ఆ తర్వాతి రోజు విడుదల చేశారు. ఈ క్రమంలోనే శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోనని అంగీకరిస్తూ మెజిస్ట్రేట్ ఎదుట సంతకాలు చేయాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. వీటిని సవాల్ చేస్తూ.. నేహా బోరా దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం తాజాగా పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# హైదరాబాద్‌లో హద్దులు దాటిన వాయు కాలుష్యం



**హైదరాబాద్:** భాగ్యనగరంలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతోంది. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, నల్గొండ నగరాల్లో సూక్ష్మ ధూళి కణాలైన పీఎం–10 స్థాయిలు జాతీయ ప్రమాణాలను మించి నమోదవుతున్నాయి. 2025–26 వార్షిక సగటు గణాంకాల ప్రకారం హైదరాబాద్‌లో పీఎం–10 స్థాయి క్యూబిక్ మీటరు గాలికి 80 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఇది జాతీయ ప్రమాణమైన 60 మైక్రోగ్రాముల కంటే 33.3 శాతం అధికం. నగరంలో వాహనాల నుంచి వెలువడే పొగ, పరిశ్రమల ఉద్గారాలు, రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, ధూళి, నిర్మాణ పనులు కాలుష్యానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. సంగారెడ్డిలో పీఎం–10 స్థాయి 78 మైక్రోగ్రాములు, నల్గొండలో 71 మైక్రోగ్రాములుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన వార్షిక ప్రమాణం 15 మైక్రోగ్రాములతో పోలిస్తే ఈ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయి. **ఆరోగ్యంపై ప్రభావం** గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలకు కారణమయ్యే ప్రమాదం ఉంది. పిల్లలు, వృద్ధులు, ఆస్తమా, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కాలుష్య నియంత్రణకు హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో అదనంగా 13 గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే చర్యలు చేపట్టారు. వాహనాల కాలుష్య పరీక్షలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, నిర్మాణ ప్రాంతాల్లో పర్యవేక్షణను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో కూలిన సీలింగ్..ఆలస్యంగావెలుగులోకి



**మహబూబాబాద్** (MAHABUBABAD) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీలింగ్ కూలిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పీడియాట్రిక్ కేర్ యూనిట్‌కు వెళ్లే కారిడార్‌లో ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న అధికారులు సీలింగ్ మొత్తాన్ని తీయించేశారు. ఆసుపత్రిలో ఇంకా కొన్ని చోట్ల ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని, అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు. గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు..

# కాలినడకనే వేల కిలోమీటర్లు



**మందమర్రి పట్టణం :** ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మంది కష్టపడకుండానే పనులు చక్కబెట్టుకోవాలని అనుకుంటారు. శారీరక శ్రమ కలగకుండా.. నడక కష్టం లేకుండానే పనులు పూర్తి చేయాలనుకునే వారు ఎక్కువవుతున్నారు. మందమర్రికి చెందిన మర్రి శివశంకర్ మాత్రం ఇందుకు భిన్నం. వేలాది కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర, పాదయాత్ర చేస్తూనే సాగుతున్నాడు.

మందమర్రి మొదటిజోన్‌కు చెందిన మర్రి శివశంకర్ డిగ్రీ చదివారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో చిన్నతనం నుంచే భక్తి మార్గంలో ముందుకు సాగుతున్నారు. తమ ఇష్టదైవాన్ని తలచుకుంటూ మాలధారణ చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి హైదరాబాద్ సువర్ణభూమి సంస్థతో పాటు గురుస్వాముల సహకారంతో పలుమార్లు యాత్రలు పూర్తి చేశారు. యా త్ర లి వే . .

2017, 2020, 2022, 2023లలో హైదరాబాద్ నుంచి శబరిమల వరకు 1,500 కి.మీ నిర్విరామంగా 37 రోజుల పాటు పాదయాత్ర చేశారు. 2017లో హైదరాబాద్ నుంచి శ్రీశైలం ఆలయం వరకు 280 కి.మీ పాదయాత్ర చేశారు 2018, 2019 సం.లో మందమర్రి నుంచి శబరిమలై వరకు 1,750 కి.మీ దూరం 47 రోజులు పాదయాత్ర కొనసాగించారు. 2018లో మందమర్రి నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు 110కి.మీ విజయవంతంగా పూర్తి చేసి ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. 2021లో రామమందిరం ప్రారంభం సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నుంచి అయోధ్యలోని రామమందిరం వరకు 1400 కి.మీ దూరం 21 రోజుల పాటు సైకిల్ యాత్రను పూర్తి చేశారు. 2022లో యువతలో ఆధ్యాత్మికత భావన పెంపొందాలంటూ కేదార్‌నాథ్ ఆలయం కొండ కింది నుంచి తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రముఖ ఆలయాల మీదుగా 12 జ్యోతిర్లింగాలను దర్శించుకుంటూ 90 రోజులు పాటు 7500 కిలోమీటర్లు యాత్రను విజయవంతంగా కొనసాగించారు. 2024, 2025లో మందమర్రి నుంచి శబరిమలకు 1700 కి.మీ సైకిల్ యాత్ర 2026లో మందమర్రి నుంచి తిరుపతికి 700 కి.మీ సైకిల్ యాత్ర చేశారు.

# 'సర్'పై కాంగ్రెస్ రాద్ధాంతాన్ని తిప్పికొట్టాలి



**హైదరాబాద్:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. నవంబరు 1న హైదరాబాద్‌లో, 3న కరీంనగర్‌లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో ప్రజల్లోకి వెళ్లి విపక్షాల తీరును వివరించాలని సూచించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించడంతో పాటు విద్యార్థులు, మేధావులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ' పేరుతో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువతకు సర్ ప్రక్రియపై వాస్తవాలను వివరించాలని సూచించారు. కరీంనగర్ ర్యాలీకి భాజపా నాయకురాలు స్మృతి ఇరానీ హాజరవుతారని తెలిపారు. కార్యాచరణ అమలుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన భూములు గుర్తించండి:



**హైదరాబాద్:** సమాజంలో హైదరాబాద్, అక్టోబరు 23: హైదరాబాద్ నగర పరిధిలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపట్టిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన ప్రభుత్వ భూములను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్) పరిధిలో మొత్తం లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మూడు విడతల్లో చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో ఒక్కో నియోజకవర్గానికి సుమారు 500 ఇళ్లను నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రెండో, మూడో విడతల్లో చేపట్టనున్న నిర్మాణాలకు కూడా ముందుగానే స్థలాలను గుర్తించాలని అధికారులకు స్పష్టం చేశారు.

పేద కుటుంబాలు నివసించే ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రి సూచించారు. లబ్ధిదారులు తమ ఉపాధిని కోల్పోకుండా, పిల్లల చదువులకు ఇబ్బందులు ఎదురుకాకుండా నివాస ప్రాంతాలకు దగ్గరగా ఇళ్లను నిర్మించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నగర శివార్లకు తరలించడం కాకుండా, నగరంలోనే నివాస సౌకర్యం కల్పించడం ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పొంగులేటి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆధునిక సాఫ్ట్‌వేర్ సహాయంతో ఆన్‌లైన్ లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా లాటరీని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. తద్వారా ఎంపిక వివరాలను ప్రజలు ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రాధాన్యం** ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి అవసరమైన భూముల గుర్తింపుతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న భూములను గుర్తించి, అవసరమైన ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం గృహ నిర్మాణ శాఖకు బదిలీ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన పేదలకు నాణ్యమైన ఇళ్లను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపికలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**చర్ల:** రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించి సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, భూసారాన్ని పరిరక్షించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం దోసిల్లపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, సహజ పద్ధతుల్లో పంటల సాగు విధానాలపై రైతులకు వివరించారు.

చర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అఫ్రీద్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిపై అధికంగా ఆధారపడటం వల్ల సాగు పెట్టుబడులు పెరగడంతో పాటు, నేలలో సహజ పోషకాలు తగ్గే అవకాశం ఉందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, పర్యావరణానికి హాని కలగకుండా పంటలను సాగు చేయవచ్చని తెలిపారు.

రైతులు స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సహజ ఎరువులు, జీవ సంబంధిత పద్ధతులను అనుసరించడం వల్ల భూసారం మెరుగుపడటంతో పాటు పంటల నాణ్యతను పెంపొందించుకోవచ్చని చెప్పారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా నేలతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని వివరించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా ఈ పద్ధతులను మరింత విస్తృతంగా అమలు చేయవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. రైతులు కొత్త వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచుకుని, తమ పొలాల్లో అనుకూలమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని సూచించారు. దీర్ఘకాలంలో సాగు ఖర్చులను నియంత్రించుకోవడంతో పాటు, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పొందేందుకు ఈ విధానాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మి కాలనీ సర్పంచి పూనెం జోగ మహాలక్ష్మి, ఎన్ఎంఎన్ఎఫ్ వాలంటీర్ అరుణ్‌కుమార్, సీఆర్‌పీలు సోయం తులసి, బీరబోయిన సూరమ్మతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలంటూ మహాధర్నా



**ఖమ్మం:** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్, వామపక్ష పార్టీల నాయకులు ఖమ్మంలో మహాధర్నా నిర్వహించారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. గురువారం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్, వామపక్షాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలతో కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో వారు గేటు ఎదుటే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో వేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని, లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రవతి, సీపీఎం నేత నున్న నాగేశ్వరరావు, సీపీఐ నేతలు భాగం హేమంత్ రావు, సురేష్, సీపీఐ (ఎంఎల్) నాయకులు పుల్లయ్య, అశోక్, ఐలయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాల్తుమ్మెద గ్రామంలో శ్రీ సద్గురు శబరిమతాజీ 37వ వార్షికోత్సవం







**నాగిరెడ్డిపేట్** నాగిరెడ్డిపేట్ మాల్తుమ్మెద గ్రామంలో శ్రీ సద్గురు శబరిమతాజీ 37వ వార్షికోత్సవం మహా కార్యక్రమం జరిగింది. పరబవనామ సంవత్సరం అశ్వయుజ శుద్ధ త్రయోదశి రోజున అనగా 23-10-2026 రోజున ప్రతి సంవత్సరం జరపడం జరుగుతుంది. గ్రామంలో ఉన్న దేవరాధనతో ప్రతి దేవాలయానికి వెళ్లి కొబ్బరికాయలు కొట్టి మొదలు అవడం జరుగుతుంది. తరువాత శబరిమతాజీ చిత్రపటాన్ని శావాలో ఊరేగింపుగా భక్తులు,సంకీర్తనలతో,ఆటపాటలతో రంగరంగా వైభావంగా తీసుకెళ్తారు. అనంతరం ఇట్టి కార్యక్రమంలో వేద బ్రాహ్మనోత్తముల చేత సద్గురు శబరిమతాజీ గారి పాదుక పూజ,మహిళల చేత అష్టోత్తర శతనామావలి మంత్రములతో పుష్పర్చన .. తదుపరి అన్నదానం కార్యక్రమం, సంధ్యకాల సమయం నుండి రాత్రి తెల్లవారే సమయం వరకు భజన సంకీర్తనలచే కార్యక్రమం జరుగుతుంది.. ఇక్కడికి 50 గ్రామాలనుంచే కాకుండా 5 జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కుల,మత,బేధం లేకుండా ప్రజలందరూ పాల్గొని ప్రవచనాలు, భజనలు చేస్తూ విజయవంతం చేస్తారు..

# శ్రీ శబరిమాత వార్షికోత్సవానికి హాజరైన నాయకులు.





శ్రీ శబరిమాత వారికోత్సవానికి హాజరైన నాయకులు. మాల్తుమ్మెద గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎంమ్మెల్యే జజాల సురేందర్ గారు, మరియు వడ్డేపల్లి సుభాషిరెడ్డి గారు తమతమ కార్యకర్తలతో కలిసివచ్చి దర్శించుకోవడం జరిగేంది.

